క్లుప్తంగా

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈమేరకు జిల్లాస్థాయిలో పోటీపడిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొని అనేక అంశాలపై చక్కగా ప్రస్తావించారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజం పట్ల అవగాన పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పద్మావతి, యువజన శాఖ అధికారి కోటానాయక్, రాములు, టైటస్‌పాల్, అరవింద్ పాల్గొన్నారు.

శాలివాహనుడికి ఘన నివాళి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కుమ్మర సంఘం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ చౌరస్తాలో శాలివాహన చక్రవర్తి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడారు. జిల్లా కేంద్రంలో శాలివాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రామచంద్రయ్య, రవి శేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌సాగర్, సారంగి లక్ష్మీకాంత్, మెట్టుగడ్డ ప్రభాకర్, సత్యం యాదవ్, నాగప్ప, రవికుమార్, నరసప్ప, వెంకటయ్య, రాజు, నాగరాజు, మాసయ్య, ఆంజనేయులు, పవన్, వెంకటయ్య, బాలచందర్, రామచంద్రయ్య, రాములు, ఎర్ర వెంకటయ్య, బుచ్చన్న మల్లేష్, నరేందర్, నరేష్, వివిధ కులసంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దళితవర్గాల పక్షపాతి

స్టేషన్ మహబూబ్‌నగర్: మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితవర్గాల పక్షపాతి అని, మరోసారి నిరూపితమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు సాయిబాబా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీలకు ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసి బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు.ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా మండలాల ఎస్సీసెల్ అధ్యక్షులు బాలయ్య, బండి నాగరాజు, నర్సింహులు, హనమంతు, ఎ.శేఖర్, రాము, నాయకులు రామాంజనేయులు, గోపాల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఏఐ బోధన విద్యార్థులకు వరం



రాజాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏఐ విద్యా బోధన విద్యార్థులకు వరమని రంగారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జనంపల్లి శశికళ అన్నారు. శనివారం మండలంలోని కల్లెపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏఐ బోధన తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యలో వెనకబడిన సీగ్రేడ్ విద్యార్థులు ఏఐ బోధన వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంఒ శ్రీనివాస్, ఎంఈఓ సుధాకర్, హెచ్ఎంలు విష్ణువర్ధన్‌గౌడ్, రఘునందన్‌రెడ్డి, నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ వర్గాల అభివృద్ధికి కృషి

చిన్నచింతకుంట: రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అరవింద్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దమగ్నాపురంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ బీసీ కులాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలతో ఆందోళన



కిష్టారంలో ఎండిన వరిచేనులో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

- అడుగంటిన భూగర్భజలాలు..
- వరి పొలంలో నిరసన వ్యక్తం చేసిన రైతులు

జడ్చర్ల: ఎండలకు తోడు భూగర్భజలాలు అడుగంటిపోవడం, కరెంట్ కష్టాల ఫలితంగా చేతికొచ్చే పంటలు ఎండుతున్నాయి. జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పంటలు ఎండిపోవడంతో పశుగ్రాసంగా వినియోగించక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో ఆగి పోస్తున్నవని, దీనికి తోడు అన్నట్లుగా కరెంట్ సరఫరాలో అంతరాయం కలగడం కారణంగా పంటలకు నీరు అందడం లేదని రైతులు లబోదిమంటున్నారు. రాత్రి వేళల్లో పూర్తిగా కరెంట్ కోతలు విధిస్తున్నారు. పగటి వేళలో కరెంట్ అడపాదడపా సరఫరా చేస్తున్నారని, నిర్దిష్ట సమయాన్ని పాటించక పోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు తెలిపారు.

డివిజన్‌లో వంద ఎకరాలు

జడ్చర్ల వ్యవసాయ శాఖ సబ్ డివిజన్‌లోని నవాబ్‌పేట, జడ్చర్ల, రాజాపూర్ మండలాల్లో దాదాపు వంద ఎకరాలకు పైగా వరి, మొక్కజొన్న పంటలు చేతికి వచ్చే పరిస్థితిలో పంటలు ఎండిపోయాయి.

రైతుల నిరసన

కిష్టారం గ్రామానికి చెందిన పలువురు రైతులు శనివారం ఎండిన తమ పంట పొలాల్లో నిరసన వ్యక్తం చేశారు. బోర్లలో నీటి మట్టం పడిపోవడం ఒక కారణం కాగా కరెంట్‌కోతలు తీవ్రమయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ వెనుకటి రోజులు గుర్తొస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరెంట్‌కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కరెంట్ ఇబ్బందులు ఇలాగే కొనసాగితే పంటలు పెద్ద మొత్తంలో ఎండిపోయే ప్రమాదముందని వారు తెలిపారు.

ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఉన్నతాధికారులకు నివేదించారు. ఇటీవల పోచమ్మగడ్డ తండాలో బీక్యా అనే రైతు తన ఎండిన వరి చేనును పశువులను మేపుతండగా సాక్షాత్తు కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించి వివరాలు ఆరా తీశారు. పంటలకు ఆరుతడి ఇచ్చే విదంగా రైతులకు అవగాహన కల్పించాలని, కరెంట్ కోతలు లేకుండా చూడాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు.

కరెంట్ కోతలతో ఇబ్బందులు



ఎకరం విస్తీర్ణంలో మొక్కజొన్న పంటను సాగు చేశాను.కరెంట్ కోతల కారణంగా నీరు పంటలకు అందడం లేదు. దీంతో చేతికందే దశలో పంట ఎండిపోయింది. గ్రామానికి చెందిన పలువురి రైతుల వరి పంట కూడా ఎండిపోయింది. అధికారులు స్పందించి కరెంట్ కోతలు లేకుండా చూడాలి. – యాదయ్య, రైతు, కిష్టారం

లోఓల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయ్



లోఓల్టేజీ కారణంగా మోటార్లు కాలిపోతున్నాయ్. గతంలో ఈ పరిస్థితి లేదు. మోటార్లు కాలడంతో రైతులపై అదనపు భారం పడు తుంది. పంటలను కాపాడుకోవడానికి రైతుల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. లోఓల్టేజీ లేకుండా నాణ్యవంతమైన కరెంట్ సరఫరా చేసి రైతులకు సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి.

–రాంలింగారెడ్డి, రైతు, పెద్ద ఆదిరాల

ఎక్కడా కోతలు లేవు

కరెంట్ కోతలు ఎక్కడా లేవు. కరెంట్ కోతలతో పంటలు ఎండుతున్నాయని చెప్పడం సరికాదు. క్షేత్రస్థాయిలో తాము ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ఎక్కడయినా సాంకేతిక సమస్యలు తలెత్తిన కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడవచ్చు. అంతే తప్ప ఇబ్బందులు లేవు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు వస్తే సరిచేస్తాం.

–వీరన్న, ఏఈఈ, విద్యుత్ శాఖ, జడ్చర్ల

సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్



ఇఫ్తార్‌లో పాల్గొన్న కొత్వాల్, తదితరులు



దేవరకద్రలో ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: రంజాన్ మాసంలోని ఇఫ్తార్‌లు సోదరభావానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం పాతపాలమూరులో శనివారం సయ్యద్ సర్ఫరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. షబ్బీర్ అహ్మద్, జహీర్ అఖ్తర్, మహ్మద్ అవేజ్ అహ్మద్, పాల్గొన్నారు.

జుమా మసీద్‌లో ఇఫ్తార్

దేవరకద్ర: స్థానిక జుమా మసీద్‌లో శనివారం రాత్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్‌డీ ఫారూఖ్‌అలీ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు.

భూములు తిరిగి లాక్కున్నారు

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల: సీలింగ్ చట్టం కింద ప్రభుత్వానికి ఇచ్చిన నాటి దొరలు మళ్లీ ఆయా భూములను పేదల నుంచి వెనక్కి లాక్కున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి శనివారం అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్‌లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వందల ఎకరాల భూముల బాగోతం నడిచిందని అన్నారు. కొండకల్, వెలిమల గ్రామాలతో పాటు రాజాపూర్ మండలంలోని చొక్కంపేట, తిర్మలాపూర్ గ్రామాల పరిధిలో నాటి దొరలు సీలింగ్‌లో ప్రభుత్వానికి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారని అన్నారు. దాదాపు 1100ఎకరాల భూముల లావాదేవీలు అక్రమంగా జరిగాయని, సాదాబైనామా కింద అక్రమార్కులు పేదల భూములను దక్కించుకున్నారన్నారు. ఖానాపూర్ గ్రామపరిధిలో తమ తాత ముత్తాతల కాలంలో సీలింగ్‌కింద ఇచ్చిన తమ భూములు దాదాపు 250 ఎకరాలు పొరపాటున మళ్లీ తమ కుటుంబానికి చెందిన భూములుగా రికార్డుల్లో వచ్చిందని ఆయా భూములను ప్రస్తుతం దున్నుకుంటున్న రైతులకే చెందే విదంగా రికార్డులను సరిచేయాలని కోరారు.

నల్లకుంటతో సంబంధం లేదు

బాదేపల్లిలోని నల్లకుంట ఆక్రమణలో తమ ప్రమేయం ఉందంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నల్లకుంటలో భూకబ్జా విషయం తన దృష్టికొచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. న్యాయపరమైన వివాదాల కారణంగా ఆక్రమణలను అధికారులు తొలగించలేక పోయినట్లు వారు తెలిపారని స్పష్టం చేశారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

గండేడ్: ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని పీసీసీ సభ్యులు నరసింహరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు మద్దతుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ఆశన్న, బోరు కృష్ణయ్య, బాలస్వామి, బాలయ్య, గుముడాల చెన్నయ్య, పులిందర్‌రెడ్డి, దస్తయ్య, కుందేటి కిష్టయ్య, పాల్గొన్నారు.

సీసీ రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి



గండేడ్: సీసీ రోడ్ల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గండేడ్, వెన్నాచేడ్ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాడవాడలా సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. చిన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఆశన్న, నారాయణరెడ్డి, పులిందర్‌రెడ్డి, శరణప్ప, రాములు, వెంకటయ్య, రవీందర్, బాలవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అడ్డాకుల: మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సరస్వతి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ ద్వారా మంజూరైన రూ.10లక్షలతో గ్రామానికి చెందిన గంగుల ప్రశాంత్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమన్నయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పరుషరాములు, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ప్రమాదాలు కొనితెచ్చుకోకండి



ఉపాధ్యాయులతో సీఐ కమలాకర్

జడ్చర్ల టౌన్: ఒంటిపూట బడులు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు చెరువులు, కుంటల వద్దకు ఈతకోసం వెళ్లి ప్రమాదాల బారిన పడకూడదని సీఐ కమలాకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉదండాపూర్ గ్రామ పాఠశాలలో నిర్వహించిన 'ఏక్ భారత్ శ్రేష్ఠభారత్'లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉదండాపూర్‌లో రిజర్వాయర్ పనులు కొనసాగుతున్నందున గుంతల్లో నీళ్లు ఉన్నాయని, వాటిలో ఈతకోసం, సరదాగా వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దన్నారు. ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ పేరుతో మహారాష్ట్రలోని సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా అక్కడి వారి వేషాధారణ, వారి వంటకాలు, నృత్య ప్రదర్శన అబ్బురపర్చాయన్నారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి మరాఠి భాషా పదాలను, వాక్యాలను పరిచయం చేయించారు. చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఏపీసీ అధ్యక్షురాలు పుష్ప, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్, పాండునాయక్, రాందాస్, రామేశ్వరి, రమాదేవి, హిమబిందు, ప్రియదర్శిని, అర్చన, రాధిక పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాల్సిందే



మాట్లాడుతున్న కిల్లె గోపాల్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మల్లికార్జున చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ వెళ్లిన కార్మికుల అరెస్టులను చేయడం సరైంది కాదన్నారు. భవన, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, బీడీ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా వెళ్లనీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడ జిల్లాల్లో అరెస్టు చేసిందని తెలిపారు. చివరికి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వాన్ని ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు అనుమతించలేదని అన్నారు, అమలు చేయలేని ప్రభుత్వం, సమస్యలను పరిష్కరించాలని పోరాడుతుంటే కార్మికుల ఇళ్ళకు వెళ్ళి అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి ఇచ్చిన హామీల అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్మికులతో సిద్ధమవుతారని హెచ్చరించారు.

తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



బోరు డ్రిల్లింగ్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

మహమ్మదాబాద్: పల్లెల్లో తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. శనివారం ఆముదాల గడ్డతాండాలో తాగునీటి కోసం బోరు డ్రిల్లింగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్కడైతే తాగునీటి సమస్య ఉంటుందో అక్కడ బోర్లు వేయించడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

రింగ్‌రోడ్డు మంజూరు చేయించాలని వినతి

జడ్చర్ల టౌన్: జడ్చర్లలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నందున రింగ్‌రోడ్డు మంజూరు చేయించాలని ఎంపీ డీకే అరుణకు శనివారం బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. బైపాస్‌రోడ్డుకు సర్వే చేయించి నిధులు మంజూరు చేయించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు అమర్‌నాథ్‌గౌడ్, ముచ్చర్ల కృష్ణయ్య, బుక్క నవీన్, మురళీకృష్ణ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చర్యలు

నవాబుపేట: ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ విక్రమ్ హెచ్చరించారు. మండలంలోని అమ్మాపూర్‌లో ప్రజలకు తాగునీటి అవసరాలకు వీధిలో ఏర్పాటుచేసిన మినీ ట్యాంక్‌ను అదే గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడు. శనివారం పంచాయతీ అధికారి తాజోద్దీన్ అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బిల్లులు చెల్లించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యోగులకు రావలసిన పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను వెంటనే చెల్లించాలని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కార్యదర్శి చంద్రనాయక్, కోశాధికారి కృష్ణమోహన్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగక తెలంగాణ ప్రాంతంలోని అన్ని రకాల ఉద్యోగులు నానా రకాలుగా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగుల బాధను అర్థం చేసుకొని బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

రేషన్ షాపుల తనిఖీ

గండేడ్: మండలంలోని లింగాయిపల్లి, గండేడ్ రేషన్ షాపులను తహసీల్దార్ నాగలక్ష్మి శనివారం తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి, అందులో ఏఏవై, అన్నపూర్ణ మిగతా కార్డులు ఎన్ని ఉన్నాయి వంటి విషయాలు డీలర్లను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు నెలనెల క్రమం తప్పకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు.

రేషన్ బియ్యం తరలింపుపై..

మహమ్మదాబాద్: గ్రామాల్లో ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు ఆటోలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. కోయిలకొండ మండలం మల్కాపురానికి చెందిన పరశురాం, కృష్ణయ్య శనివారం గండేడ్ మండలంలోని కొండారెడ్డిపల్లిలో ప్రజల నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరించారు. వాటిని రెండు ఆటోల్లో తరలిస్తున్నారు. విషయం పోలీసులకు తెలియడంతో అక్కడికి వెళ్లి రెండు ఆటోల నుంచి ఐదు క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తప్పుడు ఆరోపణలు చేయడం తగదు



నవాబుపేట: జడ్చర్ల ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని అప్రతిష్టపాలు చేసేలా సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాజకీయంగా ఎమ్మెల్యేను ఎదుర్కొనే సత్తాలేక సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ విక్రమ్ కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలకంఠ, సత్యం, ఆంజనేయులు, రాము, నర్సింహులు, మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



చిన్నచింతకుంట: మండలంలోని పల్లమరి గ్రామ ఊక చెట్టు వాగునుంచి శనివారం తెల్లవారుజామున అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తుండగా ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కి తరలించి ట్రాక్టర్ డ్రైవర్లు కుమార్, రాజు, మోహన్, శంకర్, జనార్ధన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు. మండలంలో ఎవరైన అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఈనెల 31లోగా ఉపకార వేతనాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సుదర్శన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ అకౌండ్ ఆధార్ సీడింగ్ వంటి వాటిని నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకొని విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసేలా కళాశాలల ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



ఆలూరులో విజేతలతో ఉపాధ్యాయులు

జడ్చర్ల టౌన్: అంతర్జాతీయ జలదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ఆలూరు జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ మాట్లాడారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, లేదంటే భవిష్యత్‌లో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిత్రలేఖన, ఉపన్యాసపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు షరీఫ్, హరినాథ్, అబ్దుల్ అలీం, సంధ్య, హైమావతి, సోములనాయక్, నిర్మల పాల్గొన్నారు.

కాలుష్యపు నీరు వదలటంపై ఆందోళన



పరిశ్రమనుంచి బయటకు వదులుతున్న కాలుష్యపు నీరు

రాజాపూర్: మండలంలోని కుచ్చర్‌కల్ గ్రామ శివారులో ఇటీవల నూతనంగా నిర్మించిన ఓ పరిశ్రమ నుంచి కాలుష్యపు జలాలను బయటకు వదలటంపై శనివారం యువకులు ఆందోళనకు దిగారు. ఇప్పటికే పరిశ్రమ నుంచి భారీశబ్దాలు రావటంతో రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నామని వారు రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమ్మరి వెంకటయ్య, ఉదయ్‌గౌడ్, జింకల శ్రీశైలం, మోటి సత్యం, అల్లె వెంకటేశ్, మంగళి వెంకటేశ్, ఎరుకలి కృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవాబుపేట: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని కొల్లూర్ సమీపంలో చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి చౌదరిగూడ మండలం చలివేంద్రపల్లికి చెందిన రాములు(50) అనే వ్యక్తి కొల్లూర్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. గుర్తుతెలియని కారు ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావటంతో అతడిని అటుగా వెళ్తున్న ప్రయాణికులు చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. శనివారం క్షతగాత్రుడి భార్య అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమే

మహమ్మదాబాద్: చదువుతో పాటు వేసవిలో విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమేనని ఎంఈఓ రాజునాయక్ అన్నారు. శనివారం మండలంలోని షేక్‌పల్లి, లింగాయపల్లి, జూలపల్లి గ్రామాలను సందర్శిచారు. ఈసందర్భంగా పాఠశాలల్లో ఒంటిపూట బళ్లు నిర్వహిస్తున్నందున విద్యార్థులు వేసవిలో ఎండలకు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. వచ్చే నెలలో వస్తున్న పరీక్షల్లో అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులున్నారు.

ఫరీద్ కుటుంబానికి సన్మానం

జడ్చర్ల టౌన్: రంజాన్ మాసం పురస్కరించుకొని 15 ఏళ్లుగా రోజు 150మందికి ఉచితంగా సహెర్ నిర్వహిస్తున్న మహమ్మద్ ఫరీద్ మాకిల్ ఖవాజా అజ్మీరీతోపాటు అతని కుటుంబసభ్యులను శాలువా, పూలమాలతో శనివారం రాత్రి జామియా మసీద్ ఆక్సా వద్ద సత్కరించారు. ఈ సందర్భంగా ఆక్సా మసీద్ సంరక్షకుడు అబు ముజఫర్, సయ్యద్ తన్వీర్‌అహ్మద్ అభినందిచారు. మసీద్ సభ్యులు ఇర్ఫాన్, సయ్యద్‌ఇమ్రాన్, సయ్యద్‌వాహిద్, షర్ఫీల్, నదీమ్ పాల్గొన్నారు.